RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 గురువారం 22 మే 2025



# మహా నాయకుడు రాజీవ్‌గాంధీ

మన సాక్షి గొంతుక డెస్క్ ప్రధానిగా దేశానికే వన్నె తెచ్చిన మహా నాయకుడు రాజీవ్‌గాంధీ అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా సచివాలయం వద్ద విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు.ఆర్థిక, సరళీకృత విధానాలతో భారత్‌ను బలమైన దేశంగా రాజీవ్‌గాంధీ నిలబెట్టారన్నారు. 18 ఏళ్లకే ఓటు హక్కును కల్పించి ప్రభుత్వాల ఏర్పాటులో యువతకు భాగస్వామ్యం కల్పించారని చెప్పారు."పహల్గాం ఘటన నేపథ్యంలో దివంగత ప్రధాని ఇందిరా గాంధీ స్ఫూర్తిని దేశంలో ప్రతిఒక్కరూ గుర్తు తెచ్చుకున్నారు. దేశ పౌరులపై దాడులకు తెగబడితే ఆనాడు ఇందిరమ్మ పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పారు. మా దేశాన్ని మేం రక్షించుకోగలుగుతాం.. ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని ఆమె ఆనాడే స్పష్టం చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెబితే కాల్పుల విరమణ చేసిన పరిస్థితి ఇప్పటి కేంద్ర ప్రభుత్వానిది. రాహుల్ గాంధీని విమర్శించడం ద్వారా భాజపా నాయకులు తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు.దేశం కోసం ప్రాణత్యాగం చేసిన చరిత్ర గాంధీ కుటుంబానిది, కాంగ్రెస్ పార్టీది. దేశ రక్షణ కోసం భారత జవాన్లకు అండగా నిలబడతాం.. అది మా బాధ్యత. దేశ సమగ్రత విషయంలో మేం రాజకీయాలు చేయం.. దేశ భద్రతకు కట్టుబడి పనిచేస్తాం" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

## ఒకే విడతలో రూ.15 వేలు..

# తల్లికి వందనం పై ఫుల్ క్లారిటీ!





మన సాక్షి గొంతుక డెస్క్ ఏపీ ప్రభుత్వంసంక్షేమ పథకాల అమలుపై దృష్టి పెట్టింది. ఈ పథకాల అమలుకు ఒక క్యాలెండర్ను సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.క్యాలెండర్ ప్రకారం పథకాలను క్రమం తప్పకుండా అమలు చేయాలని.. జూన్లో పాఠశాలలు తెరిచేలోగా తల్లికి వందనం పథకం అమలు చేయనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. మరోవైపు ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని.. ఈ పథకాలకు ఎంత ఖర్చవుతుందో నివేదిక ఇవ్వాలని క్యాబినెట్ సమావేశంలో అధికారులను ఆయన ఆదేశించారు. ఈ నెలలో ఏ పథకం అమలు చేస్తామో చెబితే ప్రజల్లో ప్రభుత్వం పై నమ్మకం పెరుగుతుందని.. వార్షిక క్యాలెండర్ ను వీలైనంత త్వరగా విడుదల చేయాలని చంద్రబాబు ఆదేశించారు. దీంతో మరో మూడు వారాల్లో తల్లికి వందనం నిధులు జమ అయ్యే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.

## వైఎస్ షర్మిల ఆమరణ దీక్ష



మన సాక్షి గొంతుక డెస్క్ విశాఖ స్టీల్ ప్లాంట్ దీక్షా శిబిరంలో కార్మికుల సమ్మెకు మద్దతుగా ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఆమరణ నిరహార దీక్షకు దిగారు. స్టీల్ ప్లాంట్ లో తొలగించిన రెండు వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను వెంటనే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గత రెండు రోజుల నుంచి విశాఖలో స్టీల్ ప్లాంట్ కాంట్రాక్టు కార్మికులు ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే.షర్మిలా రెడ్డి ఆమరణ దీక్షకు పెద్ద ఎత్తున మద్దతు పలికిన స్టీల్ ప్లాంట్ కార్మికులు ఆమెను స్వాగతించారు.

## మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కు షోకాజ్ నోటీసులు



మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు సునీతారావుకు బిగ్ షాక్ తగిలింది. ఆమెకు ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా షోకాజ్ నోటీసులు జారీ చేశారు

# వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి.





మన సాక్షి గొంతుక డెస్క్ హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు పడుతున్నందున అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.మరో మూడు రోజులు వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మార్కెట్లలో ఉన్న ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ముఖ్యమంత్రి ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు చేపట్టాలని అన్నారు

## ఎస్‌బీఐ బ్యాంకులో కన్నడ వివాదం..





మన సాక్షి గొంతుక డెస్క్ కర్నాటకలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన ఓ మేనేజర్ .. కన్నడ భాషలో మాట్లాడేందుకు నిరాకరించింది. కస్టమర్‌తో హిందీ తప్ప మరో భాషలో మాట్లాడబోనని తేల్చి చెప్పింది.బ్యాంక్ మేనేజర్, కస్టమర్ మధ్య జరిగిన వాగ్వాదానికి చెందిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర సీఎం సిద్దరామయ్య తన ఎక్స్ అకౌంట్‌లో స్పందించారు. కన్నడ భాష మాట్లాడలేకపోయిన ఆ బ్యాంక్ మేనేజర్‌ను బదిలీ చేసినట్లు సీఎం సిద్దరామయ్య తెలిపారు. సూర్యనగర్ బ్రాంచీకి చెందిన బ్యాంక్ మేనేజర్ ప్రవర్తన సరిగా లేదన్నారు. తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన చెప్పారు. స్థానిక భాషను గౌరవించడం అంటే ప్రజల్ని గౌరవించినట్లే అని పేర్కొన్నారు. ఆమెను ట్రాన్స్‌ఫర్ చేస్తూ ఎస్బీఐ వెంటనే తీసుకున్న నిర్ణయాన్ని ఆయన స్వాగతించారు. ఈ సమస్య ఇంతటితో ముగిసినట్లుగా భావించాలన్నారు.

## నోటీసులు ఎన్ని ఇచ్చినా ఎదుర్కొంటాం

మన సాక్షి గొంతుక డెస్క్ నోటీసులు ఎన్ని ఇచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటాం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. చట్టాలు, న్యాయ వ్యవస్థపై తమకు నమ్మకం ఉంది.కాంగ్రెస్, బీజేపీ ఉమ్మడి నాటకంలో భాగంగానే నోటీసులు.. ప్రజా సమస్యలను గాలికొదిలి నోటీసులు ఇస్తున్నారు. దిక్కుతోచని పరిస్థితుల్లోనే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని కేటీఆర్ ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి.. కాంగ్రెస్, బీజేపీ కలిసి నాటకాలు ఆడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని బలిగొంటున్నారు. ఎప్పటికైనా న్యాయం, ధర్మం గెలుస్తాయి. నిజాయితీ ఎప్పటికీ ఓడిపోదు. మీరు ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేని చేతకాని ప్రభుత్వం ఇది. తులం బంగారం ఏమైంది? 4 వేల రూపాయల పింఛన్లు ఏమయ్యాయి? మీరు ఎన్ని నోటీసులు ఇచ్చినా అవి దూది పింజల్లా ఎగిరిపోతాయి. మీవి అన్ని చిల్లర ప్రయత్నాలు మాత్రమే. ప్రజలు మిమ్మల్ని తిరస్కరించనున్నారు. రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే వస్తాయి. ప్రజలు తిరగబడే రోజులు వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఆత్మగౌరవ భవనం స్థలం జోలికి వస్తే ఖబడ్దార్ !



మేడిపల్లి మన సాక్షి గొంతుక మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలంలోని సర్వే 103లో రజక ఆత్మగౌరవ భవనం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని కబ్జా చేయాలని చూస్తే సహించేది లేదని రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ కొన్నే సంపత్ రజక అన్నారు. మంగళవారం నాడు మేడిపల్లి లోని రజక ఆత్మగౌరవ భవనానికి కేటాయించిన స్థలాన్ని సందర్శించిన నాయకులు మాట్లాడుతూ 2018 సంవత్సరంలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కులా సంఘాలకు ఆత్మగౌరవ భవనాల కోసం కేటాయించిన స్థలాల్లో రజక జాతీకి మేడిపల్లి లోని సర్వే నెంబరు 103 లో స్థలాన్ని జీవో నెంబరు 20 ద్వారా స్థలాన్ని కేటాయించిందని కానీ కొందరు స్థానిక నాయకులు రాజకీయ పలుకుబడిని ఉపయోగించి రజక ఆత్మగౌరవ భవనానికి కేటాయించిన స్థలాన్ని కబ్జా చేయాలని చూస్తున్నారని వాపోయారు.గత ఆదివారం నాడు రాత్రి కొందరు స్థానిక అధికార పార్టీ నాయకుల ప్రోద్బలంతో పేదల గుడిసెల ముసుగులో రజక ఆత్మగౌరవ భవనం స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు చేశారని దీనికి స్పందించిన రెవెన్యూ అధికారులు తమ సిబ్బందితో కలిసి కూల్చివేతలు చేపట్టారని అన్నారు. ఈ విషయమై మాజీ మంత్రి, శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య స్థానిక కలెక్టర్ తో మాట్లాడి త్వరగా ఫెన్సింగ్ వేసే ఏర్పాటు చేయాలని సూచించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో రజక సంఘాల సమన్వయ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలాపూర్ బాలరాజు, అబ్బోల్లా నాగేష్,సట్టు దుర్గాప్రసాద్, చిట్యాల రమేష్, చిట్యాల అబేపు విజయ్గో,గొరుకంటి కృష్ణ, గోరుకంటి రామలింగం తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా నామాల సురేందర్ జన్మదిన వేడుకలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గ నాగార్జునసాగర్ నియోజకవర్గంగుర్రంపోడ్ మండలం

మొసంగి గ్రామం నందు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు మున్నూరు కాపు సంఘం గుర్రంపోడు మండల అధ్యక్షులు నామాల సురేందర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని పార్టీలకతీతంగా గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.జన్మదిన వేడుకల సందర్భంగా శాలువాతో సన్మానం చేసి, బర్త్ డే కేకును కట్ చేసి బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మొసంగి గ్రామ మాజీ సర్పంచ్ యనమల కృష్ణ ప్రసాద్, ఉపసర్పంచ్ ఆడెపు లింగయ్య,మాజీ ఎంపీటీసీ సలహాదారుడు ప్రసాద్, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంటిగొర్ల లింగయ్య యాదవ్, మొసంగి యాదవ సంఘం అధ్యక్షులు మర్రి బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నామాల సురేష్, మండల సీనియర్ నాయకులు మరియు యాదవ సంఘం నాయకులు పిల్లి వెంకన్న,శీలం బాలయ్య,కాంసాని పిచ్చయ్య, పసుపులేటి చల్మయ్య, నామాల పెద్ద బిక్షం,నీలకంఠం లింగయ్య,మట్టిశెట్టి ఈదయ్య, యూత్ నాయకులు కుంటిగొర్ల సాయి కుమార్ (బాబు), పిల్లి శంకర్,పిల్లి అంజయ్య, శీలం వెంకన్న, శీలం సైదులు,శంకర్, మట్టిశెట్టి శంకర్, నీలకంఠం శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## అంజన్న ఆలయానికి 2079 పీట్ల

# మ్యాట్ బహుకరించిన భక్తులు

మన సాక్షి గొంతుక/మల్యాల కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్ కి చెందిన పలువు స్నేహితులు మ్యాట్ (కార్పెట్) బహుకరించారు. రూపాయల 2.5 లక్షతో కొనుగోలు చేసిన 2079 ఫీట్ల మ్యాట్ ను ఆలయ ఈవో శ్రీకాంత్ రావుకు అందజేశారు. ఇటీవల కొండగట్టు అంజన్న దర్శనానికి వచ్చే భక్తుల ఇబ్బందులను దృష్ట్యా మ్యాట్ అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మధుసూదన్ గౌడ్, డీఈ రఘునందన్, మ్యాట్ బహుకరించిన వెంకట సాయినాథ్, వరుణ్, రాజేశ్, పురుషోత్తం రెడ్డి, వెంకట్ నాయక్, కరీంనగర్ మాజీ కోఆప్షన్ నెంబర్ జమీల్, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి నివాళులర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్...




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక మే 21 హైదరాబాద్ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34 వర్ధంతి నీ పురస్కరించుకొని మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం హైదరాబాదులో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశాన్ని 21 వ శతాబ్దపు సాంకేతిక విప్లవంలోకి తీసుకొచ్చారని వారి చొరవ తోనే దేశం టెక్నాలజీలో పురోగమించిందని ఆయన అన్నారు. 18 ఏళ్లకు ఓటు హక్కు పంచాయతీరాజ్ చట్టం జవహర్ యువజన లాంటి విధానాలు ఆయన దూర దృష్టికి నిదర్శనమని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హైదరాబాద్ పలు ప్రాంతాలలో వర్షం...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మే 21 హైదరాబాదులోని పలు ప్రాంతాలలో భారీ వర్షం కురిసింది. దిల్ సుక్ నగర్ మలక్ పేట నాంపల్లి చార్మినార్ కోటి ఆబిడ్స్ రామంతపూర్ అంబర్ పేట్ సికింద్రాబాద్ మారేడ్ పల్లి రాంనగర్ ముషీరాబాద్ తదితర ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. ఇప్పటివరకు తీవ్ర ఎండలతో ఉక్క పోతతో ఇబ్బందిపడిన నగరవాసులకు వర్షంతో కొంత ఉపశమనం లభించినట్లు అయింది. మరిన్ని ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై ఉంది

# జే ఎన్ టి యు పరిధిలో పిహెచ్ డి నోటిఫికేషన్ విడుదల..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక మే 21 హైదరాబాద్ జే ఎన్ టి యు పరిధిలో 2025 - 26 కి సంబంధించి పి హెచ్ డి అడ్మిషన్ కు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు యూనివర్సిటీ రిజిస్టర్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఫుల్ టైం పి హెచ్ డి రీసెర్చ్ ప్రోగ్రాం తో పాటు పార్ట్ టైం కు సంబంధించి ఈ నెల 24 నుంచి జూన్ 16వ తేదీ వరకు ఆన్ లైన్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఆయన తెలిపారు. జూన్ 20వ తేదీ వరకు రూ ఒక వెయ్యి లేట్ ఫీజు తో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదవడం నేరమా...

పాఠాలు నేర్వరు.....పనులు చేయరు
కోట్లల్లో నిధులు వచ్చి ఏడాది పైగా పూర్తి
ముందుకు సాగని మన ఊరు మన బడి
ఎలక్షన్లు వస్తే ఇదే ప్రభుత్వ పాఠశాల పోలింగ్ కేంద్రం
వచ్చేనెల జూన్ 12 నుండి పాఠశాలలో ప్రారంభం





మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులినాగారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మన ఊరు మనబడిలో భాగంగా అదనపు తరగతి గదులు డైనింగ్ హాల్ నిర్మాణ పనులు రూ" 94 లక్షలు నిధులు మంజూరయ్యాయి.. గుత్తదారు. కొత్త భవన నిర్మాణాలకు పిల్లర్లు వేసి వదిలేశారు. పనులు సాగడం లేదు విద్యార్థులు గదులు సరిపోలేక ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థినీ విద్యార్థులు అదనపు గదులు లేక.. చాలా ఇబ్బందులు పడుతున్నప్పటికీ... అధికారుల తప్పిదం వలన ప్రధానోపాధ్యాయులు టీచర్స్ ఉన్న గదులలోనే.. పాటలు నేర్పించడం జరుగుతుంది.. అలాగే తరగతి గదిని వంటగది లేకపోవడంతో... వంటగది కోసం ప్రత్యేకంగా వాడడం జరుగుతుంది. మరియు టాయిలెట్స్ కరెక్టుగా లేకపోవడంతో... విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.... ఏకంగా ఒక క్లాస్ రూమ్ ని పూర్తిగా నేలమట్టం చేసి కొత్తగా నిర్మించాలనుకున్నారు... ఉన్నదానికే దిక్కు లేదంటే.... కొత్త దానికి శ్రీకారం చుట్టారు.... మహేశ్వరం నియోజకవర్గానికి... తొలి గడపగా చెప్పుకునే... నాగారం గ్రామం... ప్రభుత్వ పాఠశాల విధానం.. చూస్తే అర్థమవుతుంది ఇక్కడ ఎవరి తప్పిదం... పాలకులదా.... కాంట్రాక్టర్ కదా... ఎవరి నిర్లక్ష్యమైన సరే ఎదుర్కొనే సమస్య మాత్రం విద్యార్థిని విద్యార్థులు మాత్రమే ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి... నాగారం ప్రభుత్వ పాఠశాల ని పట్టించుకోవాలని చెప్పేసి గ్రామస్తులు వేడుకుంటున్నారు గ్రామస్తులకు విజ్ఞప్తి.... గ్రామంలో చాలామంది నాయకులు ఉన్నారు... శ్రీరామనవమి వస్తుంది అంటే... అందరూ ఒకే చోట కూర్చొని.... దేవాలయాన్ని ఎంత అంగరంగ వైభవంగా... చేస్తున్నారో... అందరికీ తెలిసిన విషయమే.. కానీ అదే దేవాలయం లాంటి స్కూల్ ఎంతోమంది విద్యార్థి విద్యార్థులను... ఉన్నత స్థాయిలోకి తీసుకెళ్లాయి అటువంటి.. ప్రభుత్వ పాఠశాలల పైన కూడా... తమ వంతు సహాయం చేయవలసిందిగా గ్రామస్తులకు అధికారులకు నాయకులకు విజ్ఞప్తి



## విద్యాశాఖలో సమూల మార్పులకు సీఎం శ్రీకారం.



ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) ప్రీప్రైమరీ ఏర్పాటుపై కసరత్తు - నోట్ బుక్స్‌రాష్ట్రవ్యాప్తంగా 41,628 స్కూళ్లలో 60 లక్షల మంది విద్యార్థులకు లబ్ధిస్కూళ్ల రిపేర్లు - అన్ని బడులకు 11వేల మంది కొత్త టీచర్లు టీచింగ్ స్కిల్స్ పెంచేందుకు ఉపాధ్యాయులకు ట్రైనింగ్ వచ్చేనెల 6 నుంచి 19వరకు మహిళాసంఘాలతో బడిబాటఇప్పటికే ఫ్రీగా బుక్స్, మిడ్ డే మిల్స్, యూనిఫామ్స్, వర్క్ బుక్స్ గత 10ఏళ్లు ప్రభుత్వ బడులను పట్టించుకోని బీఆర్ఎస్ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యాశాఖలో కీలక మార్పులు.సర్కార్ బడులతోనే ఉన్నత విద్యాప్రమాణాలు- రండి చదవండి.లీడ్ ఇండియా - కేఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు స్కిల్స్ డెవలప్ మెంట్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి-కాంగ్రెస్ నేత, మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి.




## కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన సబితా ఇంద్రారెడ్డి .

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో మంజూరైన 43 కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ :- మా గవర్నమెంట్ ఏర్పడ్డ 100 రోజుల్లోనే ఇస్తామన్న తులం బంగారం, మహిళలకు 2 వేల 500, కచ్చితంగా ఇవ్వాల్సిందే అన్నారు అన్నారు.. అలాగే కేసీఆర్ కిట్టు తరహా కిట్టు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చెక్కులు అందుకుంటున్న సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు... కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల లబ్ధిదారులు, ప్రింట్ మరియు ఎలోక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

## శంషాబాద్‌లో తిరంగయాత్రకు

# విశేష స్పందన




రంగారెడ్డి, మే 21 (మన సాక్షి గొంతుక):భారత త్రివిధ దళాలు పాకిస్థాన్‌పై వీరపూరితంగా పోరాడి సాధించిన ఘన విజయాన్ని పురస్కరించుకొని, ఆ సైనికుల త్యాగాలకు సంఘీభావంగా బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం శంషాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలో తిరంగ యాత్ర ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన బీజేపీ ప్రాంత సంఘటన మంత్రి శ్రీ చంద్రశేఖర్ జీ మాట్లాడుతూ"దేశాన్ని రక్షించేందుకు ప్రాణాలను అర్పించిన జవాన్లు మన గర్వకారణం. వారి సేవలను మనం ఎప్పటికీ మరవలేం. ఈ తిరంగ యాత్ర ద్వారా వారి త్యాగాలకు గౌరవం తెలియజేస్తున్నాం" అని తెలిపారు.చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు శ్రీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ"జవాన్ల సంకల్పం, శౌర్యమే ఈ దేశ భద్రతకు ఆదారం. యువత దేశభక్తితో ముందుకు రావాల్సిన సమయం ఇది. ప్రతి ఒక్కరూ భారత త్రివిధ దళాల పట్ల గౌరవం కలిగి ఉండాలి" అని సూచించారు.బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ల మహేందర్ మాట్లాడుతూ"యువతే దేశ భవిష్యత్. వారు జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తితో ముందడుగు వేయాలి. తిరంగ యాత్రలు యువతలో చైతన్యం తీసుకువస్తాయి" అని అన్నారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్ మాట్లాడుతూ,"గ్రామీణ, పట్టణ ప్రాంతాల నుంచి వేలాది మంది పాల్గొనడం వల్ల దేశభక్తి పట్ల ఉన్న ఆసక్తి స్పష్టమవుతోంది. ఈ కార్యక్రమం సైనికుల త్యాగాలను స్మరించుకునే మంచి వేదికగా నిలిచింది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, యువజన సంఘాలు, గ్రామీణ సంఘాలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 22 మే 2025

## తాగునీటి సమస్యపై వెంటనే స్పందించిన గ్రామ పంచాయతీ అధికారులు

ప్రజలకు ఎప్పటికప్పుడు సేవలందించడమే లక్ష్యం బీసీ రాష్ట్ర కార్యదర్శి విజయ్ కుమార్



కొందుర్గు, మే 21 (మన సాక్షి గొంతుక):రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలానికి చెందిన చెక్కలోనిగూడ గ్రామంలో గత రెండు రోజులుగా తాగునీటి సమస్య ఎదురైంది. గ్రామంలో ఉన్న బోరు మోటార్ రిపేర్ కావడంతో గ్రామస్థులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి, కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జి. విజయ్ కుమార్ వెంటనే గ్రామ పంచాయతీ సెక్రటరీ సురేఖ మేడం మరియు ఎండి. ఫార్మష్ గారిని ఫోన్ ద్వారా సంప్రదించి సమస్యను వివరించారు.వెంటనే స్పందించిన గ్రామ సిబ్బంది, గ్రామానికి కొత్త స్టార్టర్ సెట్ ఏర్పాటు చేయించి బోరు మోటార్‌ను మరమ్మతు చేయించారు. తక్కువ సమయంలో స్పందించి నీటి సమస్యకు పరిష్కారం చూపిన పంచాయతీ అధికారుల తక్షణ చర్యను విజయ్ కుమార్ ప్రశంసించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “ప్రజలకు ఎప్పటికప్పుడు సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యం. చిన్న సమస్యను పెద్ద సమస్యగా మారే ముందు పరిష్కరించడం మా విధి. అధికారులు చొరవగా స్పందించడం అభినందనీయం. గ్రామాభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలి,” అని అన్నారు.గ్రామస్థులు కూడా అధికారుల స్పందనపై హర్షం వ్యక్తం చేస్తూ పంచాయతీ సిబ్బందికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## పేదింటి ఆడబిడ్డల వివాహాలకి పుస్తె మట్టెలు అందజేత.

### వాస్విక్ ఫౌండేషన్ వారి వితరణ







మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. బచన్నపేట మండలం కేశిరెడ్డిపల్లి గ్రామానికి చెందినతుడుము సంతోష, శ్రీ.శే ఐలయ్య గార్ల కుమార్తె సుకన్య వివాహానికి మరియు బచ్చన్నపేట మండలం బసిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన చెప్యాల యాధలక్ష్మి శ్రీ.శే కనకయ్య కూతురు ప్రియాంక వివాహానికి వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్,వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డిలు పుస్తె మట్టెలను మరియు 5000 రూపాయల నగదు మల్లవరం సుష్మిత వెంకటేశ్వర్లు రెడ్డి చేతుల మీదుగా అందివ్వడం జరిగింది. ఈ పేదింటి కూతురి వివాహానికి వారి ఆర్థిక పరిస్థితులను తెలుసుకున్న వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్, వైస్ చైర్మన్ వారికి పుస్తె మట్టలను కానుకగా బచ్చన్నపేట మండలంలోని వారి ఇంటి వద్దకు వెళ్ళి కుటుంబ సభ్యుల సమక్షంలో కానుకగా ఇవ్వడం జరిగింది.అనంతరం వారి కుటుంబ సభ్యులు ఎంతో సంతోషాన్ని వ్యక్తంచేస్తూ ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు . కార్యక్రమంలో ఆముదాల భూపాల్ రెడ్డి,నూకల నర్సిరెడ్డి, నూకల రమేష్ రెడ్డి, గొట్టె చంద్రమౌళి,కక్కెర్ల ఉపేందర్, సూర్య భాయ్,పిల్లి ఆంజనేయులు, బాలరాజు గౌడ్, సాగర్,గాలి తిరుపతి,సందీప్,నర్సింగ రావు, రమ్య తదితరులు పాల్గొన్నారు.



## గీత కార్మికులకు రక్షణ కవచం కీట్ల అందజేత

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లాలో కాటమయ్య రక్షణ కవచం కీట్లను కల్లుగీత కార్మికులకు,బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి బి రవీందర్, ఎంపీ డీ వో మల్లికార్జున్ జిల్లా కోఆర్డినేటర్ బాల్నే వెంకట మల్లయ్య , బచ్చన్నపేట మండలంలోని బచ్చన్నపేట కొన్నె,ఇటిక్యాలపల్లి, సల్వాపూర్ ,నాగిరెడ్డిపల్లి ,రామచంద్రపురం, బసిరెడ్డిపల్లి ,కేశరెడ్డిపల్లి ,బండనాగారం ,కట్కూర్ గ్రామాలకు చెందిన కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్లను అందజేశారు ఈ కార్యక్రమంలో, జూనియర్ అసిస్టెంట్ ఇర్ల కుమారస్వామి, వి. శేఖర్, గడ్డం సురేష్, ట్రేనర్స్ వడ్లకొండ వెంకటేష్,కేజీ కేస్.బొమ్మెన రాజయ్య, మండల అధ్యక్షులు యాదండ్ల పరంధామ, పంచరాజు సెక్రటరీ భరత్, బైరగోని బలరాములు,టి సి ఎస్ అధ్యక్ష కార్యదర్శులు గూడెపు తిరుపతి,కక్కర్ల రాజు బత్తిని యాదగిరి బత్తిని రవి ,రమేష్ యాదన్న శ్రీనివాసు, తీగల దయాకర్, నేరెళ్ల రాజయ్య, తదితరులు పాల్గొన్నారు



## సెక్రటేరియట్‌వద్దజర్నలిస్టులతో దురుసుగా ప్రవర్తించిన ట్రాఫిక్ సీఐ..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్

మన సాక్షి గొంతుక మే 21 హైదరాబాద్ సెక్రటేరియట్ వద్ద మీడియా పాయింట్ వద్ద ట్రాఫిక్ సిఐ భాస్కర్ జర్నలిస్టులతో దురుసుగా ప్రవర్తించిన ఘటనపై జర్నలిస్టు సంఘాల నుండి విమర్శలు వెళ్ళు వెత్తుతున్నాయి.జర్నలిస్టుల బైకులు పార్కు చేసిన ప్రాంతాన్ని ఖాళీ చేయాలంటూ జర్నలిస్టులను బెదిరించినట్టు జర్నలిస్టులు ఆరోపించారు. తమకు వేరే పార్కింగ్ స్థలం లేదని చెప్తున్నా సీఐ భాస్కర్ వినకుండా కొందరి జర్నలిస్టులను తోసివేసినట్లు జర్నలిస్టులు చెప్పారు. ఈ వ్యవహారం పై విచారణ జరిపించాలని మీడియా వర్గాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.



మన సాక్షి గొంతుక

## నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరణించారు



## హనుమాన్ గురుస్వామి బలవంతుల రాజు స్వామిని సత్కరించిన తోటి స్వాములు..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్

మన సాక్షి గొంతుక మే 21 హైదరాబాద్ నీరుకుళ్ళ గ్రామంలో 101 రోజుల హనుమాన్ మాల వేసిన గురు స్వామి బలవంతుల రాజు స్వామిని మూడు గ్రామాల నీరుకుళ్ళ పెంచికలపేట కేశవాపూర్ సంబంధించిన స్వాములు శాలువాతో సత్కరించారు. అనంతరం భక్తి పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో. గురూ స్వాములు అల్లం నరశింగం యు చందు బలవంతుల శ్రీకాంత్ బొహిని రాజు కుమార్ కావటి రాజు నిఖిల్ నర్రా రాజు .
మరియు మూడు గ్రామాల హనుమాన్ స్వాములు ప్రజలు పాల్గొన్నారు



## ఉపాద్యాయ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

మన సాక్షి గొంతుక న్యూస్/నర్మెట్ట:

ఉపాద్యాయ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి ఐలయ్య అన్నారు.నర్మెట్ట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో ప్రభుత్వ టీచర్ల 5 రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా 2 వ రోజు శిక్షణలో మండల విద్యాశాఖ అధికారి ఐలయ్య మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన 5 రోజుల టీచర్ల శిక్షణ కార్యక్రమాల్లో ప్రతి ఉపాద్యాయుడు పాల్గొని నూతన బోధన నైపుణ్యాలు ఉపయోగించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నైపుణ్యాలు పెంచాలని అలాగే బడుల్లో విద్యార్థుల ప్రవేశాల సంఖ్య పెరిగే విధంగా అందరూ కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమాల్లో మండల రిసోర్స్ పర్సన్స్ మరియు ఉపాద్యాయులు పాల్గొన్నారు.




## ఘనంగా రాజీవ్ గాంధీ గారి వర్ధంతి నివాళులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

నూతన భారత నిర్మాణానికి మార్గం చూపిన విజనరీ నాయకుడు,ఐటీ విప్లవానికి ఆద్యుడు,దేశానికి అత్యుత్తమ సేవలందించిన భారతరత్న రాజీవ్ గాంధీ గారి వర్ధంతి సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ గారి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జనగామ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దూడల సిద్దయ్య గౌడ్ మాట్లాడుతూ ఆయన చూపిన దారిలోనే ప్రజాస్వామ్య పరిరక్షణకు నిరంతరం కట్టుబడి ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో బచన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి,జనగామ టౌన్ బీసీ సంఘం అధ్యక్షుడు జాయ మల్లేష్ కురుమ,జిల్లా నాయకులు కాముని శ్రీనివాస్,జనగామ మండల మాజీ అధ్యక్షులు కొన్నే మహేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ సలేంద్రి శ్రీనివాస్ యాదవ్,మేకల ఉపేందర్ రెడ్డి,రాజేందర్ రెడ్డి,ఉపేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ నీలా రమేష్,యాసారపు కర్ణాకర్,జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ యాసారపు పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






# ముందస్తు అక్రమ అరెస్ట్ లు బీజేపీ నాయకులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:

ఈరోజు సాయంత్రం ఎంఐఎం నాయకులు అసదుద్దీన్ ఓవైసీ వక్ఫ్ బోర్డు చట్టానికి వ్యతిరేకంగా ముస్లింలని సంగటితం చేయడానికి నల్లగొండ పట్టణానికి విచ్చేస్తున్నారు. ఎక్కడ అడ్డుకుంటారో అనే భయంతో బిజెపి నాయకులని గుర్రంపోడ్ పోలీస్ వారు ముందస్తుగా అరెస్ట్ చేయడం జరిగింది. అరెస్ట్ అయినా వారిలో బీజేపీ మండల నాయకులు ముస్కు పృథ్వి, తూటిపల్లి రామకృష్ణ, బైరవని గణేష్, వొద్దగోని మణి, కానమోని వెంకన్న తదితరులు వున్నారు.



# రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి: రంగారెడ్డి

## జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీ జ్యోతిభీమ్ భరత్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి

దేశానికి సాంకేతికతను తీసుకువచ్చింది రాజీవ్ గాంధీనేనని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు.

# బీజేపీ నూతన మండల కమిటీ ఎన్నిక

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు సౌద రమేష్ ఆదేశానుసారం 12 మంది పదాధికారులు మరియు 34 మంది కార్యవర్గ సభ్యులతో కలిపి 46 మందితో బిజెపి నూతన మండల కమిటీని మండల అధ్యక్షులు లద్దునూరి మహేష్ యాదవ్ ప్రకటించడం జరిగింది.మండల అధ్యక్షుడు గా మరోమారు లద్దునూరి మహేష్ యాదవ్ కొనసాగనుండగా,ఉపాధ్యక్షులుగా బండ శ్రీనివాస్,జీనుకాల రవి,చెరుకూరి అనిల్,బడికే మమత,ప్రధాన కార్యదర్శిగా నామాల మహేందర్,బీజ్జ రమేష్,కార్యదర్శి కేశవపట్నం కిరణ్,తేజవత్ రాధికా,కళ్యాణి,కూకట్ల బాలనరయ్య,కోశాధికారి విశ్వానదుల రాజు లు ఎన్నికయ్యారు.గ్రామ స్థాయిలో బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని,నూతన కమిటీకి మహేష్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు.

# విచారణ పేరుతో నోటీసులా... సిగ్గుచేటు

## ఇదంతా కక్షసాధింపు చర్యల్లో భాగమే తెలంగాణ మరోసారి మర్లబడతది

## కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై జనగామ ఎమ్మెల్యే డా.పల్లా ఫైర్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



మట్టి మనుషుల కష్టాలను తెలుసుకునే నాయకుడు కేసిఆర్ .కాబట్టే వ్యవసాయాన్ని పండుగ చేసి..రైతుకు కుడిభుజంగా నిలిచాడు,తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఆ మహానేతను లక్ష్యంగా చేసుకొని విచారణ పేరుతో ప్రస్తుత సర్కారు ఇబ్బంది పెట్టాలని చూస్తే తెలంగాణ మరోసారి మర్లబడడం ఖాయమని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో హెచ్చరించారు.వారు మాట్లాడుతూ కాళేశ్వరం కమిషన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ పై కుట్రలకు తెరలేపిందని,సర్కారు చేతకాని తనాన్ని,పాలనా వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు ఇలాంటి చర్యలకు పాల్పడడం సిగ్గుచేటన్నారు.పదేళ్లలో కేసీఆర్ తెలంగాణను అన్ని రంగాల్లో ముందుంచారని,రాష్ట్ర కీర్తిని విశ్వవ్యాప్తం చేశారన్నారు.ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణను కేసీఆర్ సస్య శ్యామలం చేశారని,రైతుల సాగునీటి గోస తీర్చేందుకు భగీరథుడిలా కంకణం కట్టుకున్నారన్నారు.తద్వారా తెలంగాణ ధాన్యాగారంగా మారిందని,దీనిని దేశంతోపాటు మిగతా దేశాలు మెచ్చుకున్నాయ న్నారు.కేసీఆర్ గుర్తులు చెరపాలనుకుంటే ఇంకా ఎదుగుతారనే విషయాన్ని మరువొద్దన్నారు.ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ప్రజలు కేసీఆర్ పాలననే గుర్తు చేసుకుంటున్నారని, రాష్ట్రానికి ఎవరు వచ్చినా ఇక్కడి కట్ట డాలను,జరిగిన అభివృద్ధికి, ఇందుకు కారణమైన కేసీఆర్ ను అందరూ గుర్తు చేసుకుంటున్నారన్నారు.ప్రభుత్వ వైఫల్యాలను కప్పి పుచ్చేందుకు, కేసీఆర్ కు ఉన్న ఇమేజ్ ను ఓర్వలేకనే సీఎం రేవంత్ రెడ్డి విచారణ పేరుతో ఆయనకు నోటీసులు ఇస్తున్నారన్నారు. ఇంత చేసినందుకా కేసీఆర్ కు నోటీసులు అని,ముమ్మాటికీ కాంగ్రెస్ కక్ష సాధింపు నోటీసులుగానే పరిగణిస్తామన్నారు.ప్రజలు అన్నివేళలూ కేసీఆర్ తోనే ఉన్నారు.ఆయనను అడ్డుకోవాలన్న ప్రతి ప్రయత్నం చివరికి ప్రజలే తిప్పికొడతారని హెచ్చరించారు.

# అశ్రునయనాలతో అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే







మన సాక్షి గొంతుక/మల్యాల మల్యాల మండల కేంద్రానికి చెందినపొన్నంమనోజ్‌గౌడ్ఇటీవల పోలాండ్ దేశం లో రోడ్డు ప్రమాదం లో మరణించారు. ఈ సందర్భంగా చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ప్రత్యేక చొరవ తీసుకొని పోలాండ్ ఎంబసీ తో మాట్లాడి వారం రోజులలో మనోజ్ భౌతిక దేహాన్ని గ్రామానికి తెప్పించారు.మనోజ్ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వం తరుపున భవిష్యత్తులో అన్ని రకాల సహాయలు అందజేస్తామని ఎమ్మెల్యే అన్నారు. అంతిమయాత్రలో జిల్లా యూత్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగారపు తిరుపతి, సంత ప్రకాష్ రెడ్డి, బట్టు విజయ్, మిలిటరీ శీను, కంచర్ల లక్ష్మణ చారి , నేరెళ్ల సతీష్ రెడ్డి ,కిషన్ రెడ్డి , అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరామ్ ప్రవీణ్ కుమార్ అంతిమ యాత్రలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు...

మన సాక్షి గొంతుక / తొర్రూర్ మే 21. పెద్దవంగర మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీరామ్ సుధీర్ కుమార్ సోదరుడు శ్రీరామ్ ప్రవీణ్ కుమార్ ప్రమాదవశాత్తు మరణించిన సమాచారం తెలుసుకొని గ్రామంలో జరిగిన అంతిమయాత్రలో పాల్గొని నివాళులర్పించిన తొర్రూర్ మండల మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, తొర్రూరు టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, పయ్యావుల రామ్మూర్తి , బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు ఎర్రం రాజు, అనుదీప్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూర్ పోలీస్ స్టేషన్ ను ఆధునికరించి పునరుద్ధరించిన పోలీస్ సిబ్బంది...



## ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్...

మన సాక్షి గొంతుక/ తోరూర్ మే 21. మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పోలీస్ స్టేషన్ ను అదునాతన సౌకర్యాలతో నూతనంగా పునరుద్ధరించి జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకను ఐపీఎస్ చేతుల మీదుగా ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ ను ప్రజల అవసరాలకు అనుకూలంగా తీర్చిదిద్దాడంతోపాటు ప్రతి పౌరుడు పోలీస్ స్టేషన్ కు వచ్చి సౌకర్యవంతంగా ఫిర్యాదు చేయగలిగే విధంగా మేము చర్యలు తీసుకుంటున్నం అని వారు తెలిపారు, పోలీస్ స్టేషన్ లో ఆధునిక సాంకేతిక పరికరాలతో పాటు మహిళల కోసం ప్రత్యేక కౌంటర్లు, సీసీ కెమెరాలు, త్రాగు నీరు, వంటి అనేక సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగింది, ఇలాంటి కార్యక్రమాల వల్ల పోలీసులు మరింత సమర్థవంతంగా సేవలు అందించడానికి వీలు ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో తోరూర్ డిఎస్పి కే కృష్ణ కిషోర్, తోరూర్ సిఐ టి గణేష్, ఎస్సై జి ఉపేందర్, వీరితో పాటు ఇతర పోలీస్ సిబ్బంది ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.




# కెసిఆర్ కి నోటీసులు ఇవ్వడం దురదృష్టకరం..

## భావోద్వేగ ప్రకటన విడుదల చేసిన ఎంపీ రవిచంద్ర..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక మే 21 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాక 10ఏండ్లు సుపరిపాలన అందించి అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చేసిన కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నరు మహానేత, గొప్ప పాలనాదక్షులు కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడం తీవ్ర బాధాకరమని ప్రజలు అంటున్నరు కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచంలోనే గొప్ప ఎత్తిపోతల పథకం ఇది ఒక్క మేడిగడ్డ బ్యారేజ్ మాత్రమే కాదు, మొత్తం 3బ్యారేజీలు,15 రిజర్వాయర్లు 9 సబ్ స్టేషన్లు,21పంప్ హౌస్ లు,203కిలోమీటర్ల టన్నెలింగ్ కెనాల్స్,1531కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్,530మీటర్ల ఎత్తుకు నీళ్లను ఎత్తిపోసే సిస్టమ్,240టీఎంసీల నీళ్ల వినియోగం.మేడిగడ్డ మొత్తం 85పియర్స్ లో కేవలం మూడంటే మూడు కుంగిపోయినంత మాత్రాన ప్రాజెక్టు పూర్తిగా విఫలమైనట్టు కాదు రాజకీయ దురుద్దేశంతో,కక్ష సాధింపు ధోరణితోనే నోటీసులు ఇవ్వడం జరిగింది తెలంగాణలోని బీడు భూములకు నీళ్లిచ్చి సస్యశ్యామలం చేయాలనే దృఢ సంకల్పంతోనే కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును కట్టారు,చార్మినార్ వద్ద చోటు చేసుకున్న అగ్ని ప్రమాదం నుంచి దేశం దృష్టిని మళ్లించేందుకే కేసీఆర్ కు నోటీసులు ఇచ్చారు ఇది కాంగ్రెస్ “డైవర్షన్ పాలిటిక్స్”లో భాగమే తప్ప మరొకటి కాదుఅధికార పార్టీ ఎన్ని కుట్రలు చేసినా, కుతంత్రాలు పన్నినా,అబద్ధాలు ఆడినా, దుష్ప్రచారం చేసినా యావత్ తెలంగాణ ప్రజలు కేసీఆర్ వెంటే ఉన్నారుకాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది,చేస్తున్నది,ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చలేక,వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఈ నోటీసులు ఇచ్చారు ఈవిధంగా ఎన్ని నోటీసులు ఇచ్చినా,కేసులు బనాయించినా,వేధింపులకు దిగినా,కుట్రలు చేసినా బీఆర్ ఎస్ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాడుతూనే ఉంటుంది. అని ఆయన అన్నారు.